దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులు అన్యాయం: సీపీఐ

విశాలాంధ్ర - సారవకోట/నరసన్నపేట: దేశంలోని దళిత, గిరిజన, మైనారిటీలపై జరుగుతున్న దాడులు అన్యాయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నియోజక వర్గంలోని సారవకోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశానికి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో బలహీనవర్గాలపై దాడులు అధికమయ్యాయని విమర్శించారు. దేశంలో రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను పాతర వేస్తూ, మతోన్మాద పాలన కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రక్షణ కరువైందన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై సనాతనవాదే దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, మోడీ పాలనలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్ధకరమైనదని, అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. గిరిజనుల పొట్ట కొట్టేలా, అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచు పెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని ఈ విధానాలు సమాజానికి దేశానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందన్నారు. మన రాష్ట్రం లో కూడా జన గణనలో కుల గణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రతినిధులు తిరుపతిరావు, లవ కుమార్, భాస్కర్ రావు, వసంత కుమార్, ధర్మారావు, చిన్నారావు, యశోద తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్: సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం కోసం జనగణనలో కుల గణన చేపట్టాలని సి.పి.ఐ జిల్లా సమితి సభ్యులు టి.తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రానురాను సామాజిక పరిస్థితులు ఘోరంగా తయారవుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2026లో జరిగే జనగణనలో భేషరుతుగా కులగనన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దళితులపై, గిరిజనులపై వేలకొలది దాడులు, దౌర్జన్యాలు జరుగుచున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపానలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు చిక్కాల గోవిందరావు, బిఎస్పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్.వి. మల్లేశ్వరావు, కె.చిన్నారావులు, కులనిర్మూలన పోరాటం సంఘం కార్యదర్శి ఎస్.వి.జగన్నాథం, సఫాయి కర్మ చారి సంఘం ఏ.కోటేశ్వరరావు, ఎ. ఈశ్వరరావు, ఏ.తిరుపతిరావు, రజక సంఘం జిల్లా నాయకులు కె. సూర్యారావు, గణేష్, ఇతర సంఘాల నుండి అప్పారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొత్స సంతోష్ అన్నారు. మంగళవారం సరుబుజ్జిలి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.

అనంతరం బొత్స సంతోష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వాన్ని పాతర వేస్తున్నారని అన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సనాతనవాదే దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. తదనంతరం సర్వే డి.పి గురుగుబెల్లి వెంకట గిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హైమా, సింహాచలం, ధర్మ, కురిని తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లావాదేవీలు సకాలంలో జరగాలి: కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సంక్షేమ పథకాలకు సంబంధించిన లావాదేవీలు సకాలంలో జరిగేటట్లు చూడాలని బ్యాంక్ అధికారుల జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. జిల్లా స్థాయి లీడ్ బ్యాంక్ కమిటీ సమావేశంను మంగళవారం నిర్వహించారు. జిల్లాలో వున్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులతో వివిధ సంక్షేమ పథకాలు అమలులో బ్యాంకుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రధానంగా రైతులకు వ్యవసాయ ఋణం, విద్యార్థుల ఎడ్యుకేషన్ ఋణాలు మంజూరు మరియు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన లావాదేవీలు సకాలంలో జరిగేటట్లు చూడాలని బ్యాంక్ అధికారులతో కలెక్టర్ అన్నారు. మత్స్య శాఖ అధికారులతో మిరైన్ ఫిషర్మెన్లకు లోన్లు, మిల్లర్ల సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఎల్.డి.యం. పి.శ్రీనివాసరావు, రీజనల్ హెడ్. పి.రాజా, వ్యవసాయ శాఖ జె.డి, యస్.సి. కార్పోరేషన్ ఈ.డి, విద్య, వ్యవసాయ, మత్స్య, మెప్మా,డి.ఆర్.డి.ఎ. నాబార్డు తదితర శాఖాధికారులు మరియు జిల్లాలో వున్న అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

నేడు 'అన్నదాత సుఖీభవ'-పీఎం కిసాన్ నిధులు జమ

విశాలాంధ్ర-హిర మండలం/పాతపట్నం: అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెల 19వ తేదిన రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నియోజకవర్గంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు.

నేడు సైలాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలంలో సైలాడ రైతు సేవా కేంద్రంలో శాసనసభ్యులు, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. దళారీ వ్యవస్థను అరికట్టేందుకు రైతు సేవా కేంద్రాల ద్వారా 2025 -26 ఖరీఫ్ సీజన్ ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులంతా పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. అలాగే అన్నదాత సుఖీభవ - పి ఎం కిసాన్ రెండవ విడత నిధులు బుధవారం మంజూరు చేస్తారని తెలిపారు.

మేలు రకం పశువులతోనే అధిక ఆదాయం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి: స్వయం సహాయక సంఘ సభ్యులు మేలి రకమైన పశువులు కొనుగోలు చేసి తద్వారా అధిక ఆదాయం సంపాదించి కుటుంబ జీవన ప్రమాణ స్థాయి పెంచుకోవాలని పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లోకనాథం అన్నారు. మండల సమైక్య కార్యాలయంలో 517 జీవోపై పశుసంవర్ధక శాఖ సిబ్బంది, వెలుగు సిబ్బందికి మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

సమావేశంలో పశువులు ఇన్సూరెన్స్ మరియు కొనుగోలులో పాటించవలసిన ప్రమాణాలు గూర్చి అసిస్టెంట్ డైరెక్టర్, వెటర్నరీ డాక్టర్స్ లక్కినేని కిరణ్ కుమార్, డాక్టర్ ప్రజ్ఞ చైతన్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ పశు సంవర్ధక శాఖ లోకనాథం, వెటర్నరీ డాక్టర్స్ కిరణ్, ప్రజ్ఞ చైతన్య, ఏ.పీ.ఎం టి.సూర్యనారాయణ, మండల సమైక్య సెక్రటరీ బి.అన్నపూర్ణ పాల్గొన్నారు.

రోగులకు సకాలంలో వైద్య సేవలందాలి - ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్

విశాలాంధ్ర - కొత్తూరు: ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. మంగళవారం ఆయన కొత్తూరు సామాజిక ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా అనంతరం కొత్తూరు ఎంపీడీవో కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాలను పీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, ఎంపీడీవో, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేయరాదు

విశాలాంధ్ర - కవిటి: గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయకూడదని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు.ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, పంచాయితీ కార్యదర్శులకు గ్రామాభివృద్ధి, పరిశుభ్రతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పరిశుభ్రత చర్యలు, వ్యర్థ నిర్వహణ, పచ్చదనం పెంపు,ప్రజాభాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీవో వరప్రసాద రావు, ఏవో శ్రీనివాస రెడ్డి, సర్పంచ్లు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-సోంపేట: మండలం పలాసపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అందరూ కృషి చేయాలని సర్పంచ్ తడక జోగారావు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు ఇంటి నుంచి సేకరించే చెత్తను ఆరుబయట పారవేయవద్దని హితవు పలికారు. వీధుల్లోకి వచ్చే చెత్త సేకరణ వాహనంలో చెత్తను వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోలాకి రమణమూర్తి, పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్, వీఆర్వో చంద్రకళ, గ్రామపెద్దల సనపల శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్యానర్లను తొలగించిన అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-టెక్కలి: విశాలాంధ్ర పత్రికలో మంగళవారం వచ్చిన పోలీసుల నిఘా నేత్రం కళ్ళు మూసుకుందా... అనే కథనంకు స్పందన లభించింది. ఇందిరా గాంధీ కూడలిలో పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చుట్టూ ఉన్న అన్ని బ్యానర్లును పంచాయతీ అధికారులు తొలగించారు. మరలా ఆ కూడలిలో బ్యానర్లు కట్టేందుకు అనుమతులు ఇవ్వకుండా చూస్తామని, బ్యానర్లు కట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.



దళితులు, ఆదివాసీలు, మైనార్టీలపై దాడులు ఆపాలి: సీపీఐ

విశాలాంధ్ర - విశాఖ: దళితులు, ఆదివాసీలు, మైనార్టీలపై దాడులను అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ డిమాండ్ చేశారు. సీపీఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో జనగణనలో కులగణన జరపాలని, బీసీలకు 42 శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ జగదాంబ జంక్షన్ బస్టాప్ వద్ద మంగళవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత దళితులు, ఆదివాసీలు, మైనార్టీలపై దాడులు పెరుగాయని విమర్శించారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోద్రా అల్లర్లలో ముస్లిం మైనార్టీలపై ఊచకోతకు గురికావడం మనం కల్లారా చూసామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం లౌకిక దేశంగా ఉన్న భారతదేశాన్ని మనువాద భావజాలాలతో ముందుకు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తెనాలిలో దళిత మైనార్టీ యువకులను నడిరోడ్డుపై సిఐ తీవ్రంగా చితకబాదారని, మైనర్ బాలికలపై, మహిళాపై జరుగుతున్న అత్యాచారాలపై కూటమి ప్రభుత్వం నేటి వరకు ఎటువంటి చర్య తీసుకోలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు ఎం.పైడిరాజు, ఎం. మన్మధరావు, సీఎన్.క్షేత్రపాల్ రెడ్డి, ఎన్.నాగభూషణం, ఎంఏ.బేగం, కె.సత్యాంజనేయ, జిల్లా సమితి సభ్యులు పైల ఈశ్వరరావు, ఎ.దేవుడమ్మ, సిహెచ్.కాసుబాబు, జె.అన్వేష్, డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకర్, రాజు, కాసుల్ రెడ్డి, ఏ.ఆదినారాయణ, ఏ.రవి, పి.పుష్ప, కే.సత్యనారాయణ, కే.తిరుపతిరావు, జి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి నాణ్యతా పరీక్షలు నిత్యం చేయాలి: జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని నీటి సరఫరా పంపింగ్ స్టేషన్ల నిర్వహణను మెరుగుపరచాలని, ప్రజలకు నిత్యం అందిస్తున్న తాగునీటి సరఫరాలో నీటి నాణ్యతా పరీక్షలు పంపింగ్ స్టేషన్లలో నిత్యం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నీటి సరఫరా ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. మంగళవారం ఆయన జోన్ - 6 గాజువాక సుందరయ్య కాలనీలో గల 10 ఎమ్.జి.డి .కెపాసిటీ పంపింగ్ స్టేషన్‌ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి.సత్య నారాయణ రాజు, జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రిలతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా పంపింగ్ స్టేషన్ అంతా కలియతిరిగి పరిశీలించారు. ప్రజలకు నిత్యం అందించే నీటి సరఫరాకు సంబంధించి అన్ని పంపింగ్ స్టేషన్లలో నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తూ నీటి నాణ్యతా ప్రమాణాలను నిత్యం పాటించేలా చర్యలు ఇంజనీర్లు చేపట్టాలన్నారు. నిత్యం శాంపిల్స్ జరపాలని, ల్యాబ్‌లకు పంపించాలని సంబంధిత రికార్డులో ఆయా వివరాలను నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కాడ స్టేషన్ నిర్వాహక ఏజెన్సీ ప్రతినిధి రమేష్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్, వార్డ్ ఎమినిటీస్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నేలతేరు కేజీబీవీని గంటా సందర్శన

విశాలాంధ్ర - ఆనందపురం: నేలతేరు కేజీబీవీని దత్తత తీసుకున్న బోసు బాబును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఆనందపురం మండలం నేలతేరు గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం కేజీబీవీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం నాణ్యత కొన్ని విషయాలు గురించి ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన పదార్థాలతో భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్‌లో తరగతి గదులు, డైనింగ్ హాల్ ఇతర సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక నాయకుడు శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ స్వచ్ఛందంగా హైస్కూల్‌కు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నసాముక్త భారత్ అభియాన్

విశాలాంధ్ర - తగరపువలస: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నసాముక్త భారత్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ టి.శ్రీవాణి మాట్లాడుతూ యువత నేడు మత్తుపదార్థాల వాడటానికి బానిసై తమ అమూల్యమైన జీవితాన్ని భవితను కోల్పోతున్నారని ఈ మత్తు పదార్థాలకు గంజాయి ధూమపానం మద్యం సేవించడం వంటివి మానుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొండపేట పరిసర ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.స్వర్ణలత, బి.సీతనాయుడు, ఏ.విజయలక్ష్మి, డాక్టర్ బి.సుదంక్ష ప్రభాకర్ పాల్గొన్నారు.

అల్లూరి సత్యనారాయణరాజు జీవిత చరిత్ర ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ: అల్లూరి సత్యనారాయణ రాజు జాతీయ ఉద్యమ నాయకుడని ప్రముఖ సాహితీవేత్త డీవీ సూర్యారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం నిర్వహణలో పౌర గ్రంథాలయంలో రచయితల అంతరంగం ఆవిష్కరణ, ప్రసంగ కార్యక్రమం జరిగింది. సభకు అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షత వహించారు. ముందుగా ఎస్డీవీ అజీజ్ రచించిన అల్లూరి సత్యనారాయణ రాజు జీవిత చరిత్ర నవలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాజకీయాల్లో ఆ రోజుల్లో అల్లూరి సత్యనారాయణ రాజు ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. కవి రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ తనపై వంగపండు ప్రసాద్ ప్రభావం ఉందని, తాను రచించిన జానపద గేయాలను ఆలపించారు. కథా రచయిత ఎస్. హనుమంతరావు మాట్లాడుతూ తన కథా సాహిత్యాన్ని, బాల సాహిత్యంపై తన కృషిని వివరించారు. నవలా రచయిత్రి పెబ్బిలి హైమావతి మాట్లాడుతూ తాను రచించిన నవలల ఇతి వృత్తాలను వివరించి, కుటుంబ, మానవ సంబంధాల విషయంలో సమాజంలో నవలా రచయితలు చైతన్యం కలిగించాలని చెప్పారు. నాటక రచయిత బీవీ అప్పారావు మాట్లాడుతూ విశాఖ నాటక రంగ చరిత్రను వివరిస్తూ నాటక సాహిత్యంలో తన కృషిని వ్యక్తం చేశారు. బసు పోతన స్వాగతం పలికారు.

సింహాద్రి నాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

విశాలాంధ్ర- సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను, ప్రొడ్యూసర్ ఆచంట గోపి పరుచూరి తదితరులు దర్శించుకున్నారు. వీరికి డి.ఈ.ఓ రాధ ఆలయ సహాయ కార్యనిర్వ హణాధికారి తిరుమలేశ్వరరావు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అర్చక స్వాములు,వేద మంత్రాల నడుమ పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని స్వామివారికి తమ తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. పిదప వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ సీఐ శ్రీ సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ శ్రీ సురేష్, ఎస్సై శ్రీ అప్పలనాయుడు తదితరులు భద్రతా పర్యవేక్షణలో పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - భీమిలి: సోషల్ జస్టిస్ అండ్ నల్సా వారి ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి ఆధ్వర్యంలో భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ప్రాంగణంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సౌజన్య మాట్లాడుతూ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 అనేది తల్లిదండ్రులు, వృద్ధులకు సంరక్షణ, సంక్షేమాన్ని అందించడానికి రూపొందించబడిన చట్టమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పార్వతీశం , న్యాయవాదులు డి కనకమహాలక్ష్మి , పి వెంకటేశ్వరరావు ,ఎం చిన్నాయిపాత్రుడు, బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి : మత్తు పదార్థాలు వినియోగం తద్వారా కలుగు నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెందుర్తి మండలం పినగాడిలో సీడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలి నిర్వహించారు. నసా ముక్తభారత్ అభియాన్ పేరుతో సీడ్ ఆర్గనైజేషన్ కౌన్సిలర్ కాళీ ఆధ్వర్యంలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మత్తుపదార్థాలు వినియోగం ద్వారా కలుగు నష్టాలను ప్రజలకు వివరించారు. మత్తు ద్వారా సమాజంలో అనేక కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని సమస్యను గుర్తించి బాధితులు చైతన్యవంతం కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బాధితునికి సి.ఎం.ఎం ఉద్యోగుల బాసట

విశాలాంధ్ర - గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ సి.ఎం.ఎం విభాగంలో కాంట్రాక్ట్ (స్వీపర్) కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న కె.నారాయణ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో జరిగిన ప్రమాదం లో తీవ్రంగా గాయమైన కాలును ఆపరేషన్ ద్వారా తొలగించిన దృష్ట్యా నారాయణ కుటుంబం ఇబ్బందుల్లో పడింది. నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని సి.ఎం. ఎం అధికారులు , ఉద్యోగులు బాసటగా నిలిచి రూ. 1, 00, 251 / విరాళాలు సేకరించి నారాయణ కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబానికి సి.ఎం.ఎం ఉద్యోగులు చూపిన చొరవ అభినందనీయం . నారాయణ కుటుంబానికి సాయం చేసిన అధికారులకు ,ఉద్యోగులకు సి.ఎం.ఎం విభాగం ప్రతినిధులు అభినందించారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కలెక్టర్, సీపీ, ఏయూ వీసీ పిలుపు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సమాజాన్ని అస్తవ్యస్తంగా మార్చే.. కుటుంబాలను ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేసే మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని, బంగారు భవిష్యత్తు వైపు అడుగులేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఏయూ వీసీ జీపీ రాజశేఖర్ యువతకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్య రహిత సమాజ స్థాపన లక్ష్యంగా కేంద్ర సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన నషా ముక్త అభియాన్ కార్యక్రమానికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ మంగళవారం అమృత్ సర్ నుంచి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి దేశంలోని వివిధ రాష్ట్రాల యువతనుద్దేశించి మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. దీనికి అనుబంధంగా ఏయూలోని ఎంవీఎస్ మూర్తి ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్.సి.బి. జోనల్ డైరెక్టర్ పంకజ్ కుమార్ ద్వివేది, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి, యువత భాగస్వామ్యమయ్యారు. విశాఖపట్టణాన్ని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చుదిద్దే మహా యజ్ఞంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

పల్లా ను కలిసిన కొత్తూరు టీడీపీ బృందం

విశాలాంధ్ర-కొత్తూరు:టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా ను కలసిన కొత్తూరు టీడీపీ నాయుకులు... విశాలాంధ్ర కొత్తూరు తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు ను మంగళవారం కొత్తూరు ఆ పార్టీ కి చెందిన మండల టీడీపీ కమిటీ అధ్యక్షులు ఆగత ముడి మాధవ్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నాయుకులు ఆగత మూడీ అరుణ్ కుమార్ ముగిలి కృష్ణ , నూలు వీరబాద్ర స్వామి, గోవిందా రావు బుజ్జి పల్లా ను కలిసి న వారిలో ఉన్నారు ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పల్లా కు ఓ వినతి పత్రాన్ని ఈ నాయుకులు అందజేశారు కొత్తూరు మండలం లో నీ పార్టీ అంతర్గత సమస్య లు ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు వివరించిన్నట్లు ఈ వర్గాలు మీడియా కు తెలిపారు

ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించవద్దు ఎమ్మెల్యేబగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు/ నరసన్నపేట: రైతులు తాము పండించే ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని. రాష్ట్ర ప్రభుత్వమే ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని జలుమూరు మండలం చల్లవానిపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యం కు సంబంధించి తేమ శాతం, తూకంలో కొలతలు టెక్నికల్ అసిస్టెంట్ సహకారంతో చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోనే రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి, 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతా పుస్తకాలకు ధాన్యం డబ్బులను జమ చేస్తుందని తెలిపారు. ఈ సీజన్లో రైతుల నుండి 51 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుందని అన్నారు. దీనికోసం రాష్ట్రంలోని 3,013 రైతు సేవా కేంద్రాల నుండి 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. అలాగే గన్ని బ్యాగులు, తేమ పరీక్ష యంత్రాలు, రవాణా సౌకర్యం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, బగ్గు అర్చన, జలుమూరు పిఎస్సిఎస్ అధ్యక్షులు, దుంగ స్వామి బాబు, తాహాసిల్దార్, జె. రామారావు ఎంపీడీవో, చిన్నమ్మడు, వ్యవసాయ శాఖ ఏడి, ఎల్, మధు, ఏవో, రవికుమార్, టిడిపి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

మాతృత్వం ఒక వరం...దత్తత ఒక మార్గం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కోటబొమ్మాలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఐసిడిఎస్ సి.డి.పి.ఓ సి. హెచ్. హైమావతి ఆధ్వర్యంలో కోటబొమ్మాలి, సంతబొమ్మాళి మండల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లతో దత్తతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిదిగా హజరైన జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ డి సీతారాములు మాట్లాడుతూ చట్ట పరమైన దత్తత వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ అనాధికార దత్తత చట్టరిత్యా నేరమని తెలియజేస్తూ దత్తతపై అవగాహన కల్పించడం అయినది మరియు గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన బాల రక్షణ కమిటీలు మరియు బాల్య వివాహాల నిరోధక కమిటీలు గ్రామస్థాయిలో బలోపేతం చేయవలసిన అవసరం ఉన్నదని అప్పుడే గ్రామస్థాయి నుండి బాల్య వివాహాల నిర్మూలించడం జరుగుతుందని తెలియజేస్తూ బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేస్తూ చట్ట పరమైన చర్యలపై అవగాహన కల్పించడమైనది బాలల హక్కులు వారోత్సవాల సందర్భంగా సమాజంలో బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేస్తూ ఎక్కడ్కెనా బాలల హక్కుల ఉల్లంగన జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సమాచారం అందించినట్లయితే సమస్య పరిష్కారముర్గం అవుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ఎం సునీత తదితరులు హజరయ్యారు.

డ్రాయింగ్ పోటీలు నిర్వహింపు

విశాలాంధ్ర- సంతబొమ్మాళి: సంతబొమ్మాలి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో సంతబొమ్మాలి ఎంపీ మోడల్ పాఠశాల, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. స్థానిక గ్రంథాలయ అధికారి కే. కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం, సంతబొమ్మాలి పాఠశాలల కు చెందిన ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు మాస్టారు, పొన్నాడ శంకర్, ముద్దాడ సిమ్మన్న, పల్లె సిమ్మన్న, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు విజయవంతం

విశాలాంధ్ర-మందస: జిల్లా అందత్వ నిర్మూలన సంస్థ సౌజన్యంతో మందస భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి (బృందావనం) ఆధ్వర్యంలో మంగళవారం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి (శ్రీకాకుళం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య సహాయకులు అక్కురాడ కావ్య 104 మందికి కంటి పరీక్షలు చేసి 33 మందికి కంటి ఆపరేషన్ లు అవసరమని గుర్తించారు. వీరికి శ్రీకాకుళం కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ లు నిర్వహిస్తారని క్యాంప్ ఇంచార్జ్ టీ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవా సమితి కన్వీనర్ వూన్న ఈశ్వరరావు ,వడ్డీ అప్పారావు జోనల్ ఇన్చార్జి భైరాగి మాస్టారు మరియు సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు వచ్చిన కంటి రోగులకు మజ్జిగ మంచినీళ్లు పులిహోర అందించారు.

బహిరంగ వేలం 21కి వాయిదా

విశాలాంధ్ర -ఆమదాలవలస: ఆమదాలవలస పురపాలక సంఘ కార్యాలయము నందు గల పాత ట్రాక్టర్ ఇంజను, తొట్టి, పాత ఇను ము, ప్లాస్టిక్, మరియు టైర్లు ఈనెల 12వ తేదీ బుధ వారం ఉదయం 11-00 లకు జరగవలసిన బహిరంగ వేలం సాంకేతిక కారణాల వలన వాయిదా పడింది అని కమిషనర్ తమ్మినేని రవి తెలిపారు. తిరిగి నవం బర్ 21వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆముదాలవలస పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించబడును అని తెలిపారు. ఆసక్తి గల గుత్తేదారు లు బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా కోరారు.

హనుమాన్ మందిర్ స్థలం పరిశీలన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి అభివృద్ధి పనులలో భాగంగా హనుమాన్ మందిర్ స్థల మార్పిడి చేయవలసి ఉండగా మంగళవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలరావు స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం మందిరం నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని ఇక్కడ హనుమాన్ మందిర్ నిర్మించడం మంచి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలుపుల గోవిందరావు, జనరల్ సెక్రటరీ పెడదా సూరపు నాయుడు, మండల బిజెపి అధ్యక్షులు జనపాల సతీష్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజానికం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శివాల

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలం పరిధిలోని చిన్న కాకితాపల్లి పి.ఎసి.ఎస్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డిసిసిబి చైర్మన్ శివాల సూర్య నారాయణ ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటిసంబంధంఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు, అధికారులు చూసుకోవాలని డిసిసిబి చైర్మన్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అంబాలి రాంబాబు, సరుబుజ్జిలి ఎమ్. ఆర్. ఓ. మధుసూదన రావు, వ్యవసాయ అధికారి మన్మధ రావు, యారగాం టీసీ చైర్మన్ వెలమల రమేష్, స్థానిక నాయకులు కూటికుప్పల కోటేశ్వరరావు, పలువురు అధికారులు, కూటమి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో జాతీయనాయకులు విగ్రహాలు అవిష్కరణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం కురుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు దాతల సహాయంతో ఏర్పాటు చేసిన 14 మంది జాతీయ నాయకులు విగ్రహాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిబాబు మంగళవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంతమంది నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేయటం ఈ పాఠశాలలోనే సూసానని ఆయన ఆనందరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రొక్కం అచ్చుతరావు దొర, నాళ్ళ ఆదినారాయణ, జి. నర్సింగరావు, టెక్కలి విద్యాశాఖాదికారి విలయన్స్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తత ఉత్సవాలు నిర్వహణ

విశాలాంధ్ర - నరసన్నపేట: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం దత్తత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఐసిడిఎస్, సిడిపిఓ, శోభారాణి పర్యవేక్షణలో జరిగింది, ఈ సందర్భంగా చైల్డ్ కేర్ ప్రతినిధులు, గీత, జనార్ధన్ రావు మాట్లాడుతూ సంతానములేని తల్లిదండ్రులు చైల్డ్ కేర్ ఆధ్వర్యంలో ఉన్న పిల్లలను దత్తత తీసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రులు శ్రీకాకుళంలోని చైల్డ్ కేర్ కార్యాలయాన్ని గాని, నరసన్నపేట ఐసిడిఎస్ కార్యాలయాన్ని గాని సంప్రదించాలన్నారు. అలాగే గ్రామస్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చిన్నారులను దత్తత తీసుకునే తల్లిదండ్రులకు ప్రభుత్వ నిబంధనలను తెలియచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ, అనురాధ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, రమణమ్మ, జయమ్మ, శ్రీదేవి, దుర్గమ్మ, లక్ష్మీ, సోమేశ్వరి, నరసన్నపేట, పోలాకి అంగన్వాడి ఆయాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘాలతో మెరుగైన సమాజం

విశాలాంధ్ర-పలాస: ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలాసలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో "సహకార సంఘాలతో మెరుగైన సమాజం" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ, "సహకార సంఘాలు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పునాది. ఇవి లక్షలాది మందికి విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ వంటి సంస్థల ద్వారా మంచి అవకాశాలు కల్పిస్తున్నాయి" అని పేర్కొన్నారు. విద్యార్థులు సహకార వ్యవస్థల ప్రాధాన్యాన్ని అర్థం చేసుకొని వాటి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన ఐ.చామంతి, ఎస్ .అను,పి.పావని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ , జోనల్ మేనేజర్ శ్రీనివాస్ , పలాస విశాఖ కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ కనక , వాణిజ్య విభాగాధ్యక్షులు పి. వెంకటరమణ , సైన్స్ విభాగ అధ్యక్షులు శ్రీనివాస్ పట్నాయక్ , అధ్యాపకులు హాజరయ్యారు. విద్యార్థినీ-విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హాస్పిటల్ స్థల సమస్య ను పరిష్కారించి భవనాలు నిర్మించండి

విశాలాంధ్ర - కొత్తూరు: మెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గతం లొ కేటాయించినస్థలం లొ భవనాల నిర్మాణం చేపట్టేటట్లు చర్యలు తీసుకోవాలి అని కొత్తూరు పర్యటన లొ ఉన్న ఐటీడీ ఏపివో కు స్వప్నల్ జగన్నాద్ వైసీపీ నాయుకులు భూర్లే శ్రీనివాస్ రావు ఒక వినతి పత్రాన్న అందజేశారు హాస్పిటల్ స్థల వివాదం పరిష్కారించి ఇప్పటి కె హాస్పిటల్ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు అయి ఉన్నాయి ఆ నిధులు తో నిర్మాణం చేపట్టాలి అని పివో కు విన్నవించుకున్నట్లు వైసీపీ నేత భూర్లే ఇక్కడ మీడియా కు తెలిపారు

స్వామిత్వ గ్రామ సభ నిర్వహింపు

విశాలాంధ్ర-హిరమండలం: మండలం లోని కోమనాపల్లి గ్రామ పంచాయతీ లో స్వామిత్వ గ్రామ సభను టెక్కలి డి డి ఓ అలివేలు మంగమ్మ డిప్యూటీ ఎంపీడీఓ మూల భాస్కర్ రావు సర్పంచ్ పల్లి శారదలుమంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ మాట్లాడుతూ స్వామిత్వ పథకం అనేది గ్రామం లో మెరుగైన సాంకేతికత తో కూడిన సర్వే మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకం అని ఇది సామాజిక ఆర్థిక సాది కారితకు ప్రోత్సహించదానికి కేంద్రంప్రభుత్వం ప్రవేశపెట్టిందని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా స్వామిత్వ పథకం గ్రామీణ నివాసభూమి పై చట్ట బద్ద మైన యాజమాన్యం ను అందిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2021 ఏప్రిల్ 24వ తేదిన రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ప్రారంభించబడిందని గ్రామీణ నివాస భూమి పై చట్ట బద్ద మైన యాజమాన్యం ను అందిస్తుందని అన్నారు. గ్రామస్థులు గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇ- పంట జాబితాను ఆర్ఎస్కే లో ప్రదర్శించాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఖరీఫ్ సీజన్ లో చేసిన ఈ- పంట జాబితాలను రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించటం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు తెలిపారు.జిల్లా లో అన్ని రైతు సేవా కేంద్రాల పరిశీలనలో భాగంగా ఆముదాలవలస రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సామాజిక తనిఖీ కోసం ఈ పంట జాబితాను ఆర్ఎస్కే లో ప్రదర్శిస్తే వాటిని రైతులు పరిశీలించి తప్పులను సరి చేసుకుంటారని వివరించారు. ఈ ప్రద ర్శన రైతులకు ఉపయోగపడటమే కాకుండా సామాజి క తనిఖీల్లో కూడా ఉపకరిస్తుందని తెలిపారు. కేంద్రా ల్లో ఉంచిన జాబితాను రైతులందరూ వివరాలను పరిశీలించుకోవాలని ఎస్ వి వై ఎస్ మనోహర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఎస్ అప్పలనాయుడు, వ్యవసాయ సహాయకులు ఎన్ పోలరాజు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఎక్కడ

- వైఎస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ

విశాలాంధ్ర-హిరమండలం: మండలంలో వరి కోతలు సుమారుగా 80శాతం పూర్తి అయినప్పటికీ సీఎం చంద్రబాబు కూటమి సర్కార్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం కూటమి ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ మంగళవారం ఎద్దేవా చేశారు, రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు దళారులు చేతిలో మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ముంథా తుఫాన్ లో సుమారుగా మండలంలో 650 ఎకరాలు నష్టం వాటిల్లితే 450 ఎకరాలకు మాత్రమే ప్రభుత్వం గుర్తించిందని, దీనివల్ల అనేక మంది రైతులు నష్టపోయారని ఆయన ఆవేదన చెందారు, సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఈ జిల్లాలో ఉన్నప్పటికీ రైతులకు న్యాయం చేసే పరిస్థితిని విస్మరించారని , సకాలంలో ఎరువులును రైతులకు చేరవేయకపోవడం వలన రైతులు బ్లాక్లో కొనుక్కుని ఎరువులను పొలాలకు వేయటం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులను రాజుల ను చేస్తే అనేక విధాలగా రైతుల ను ఆదుకుంటే ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతును నష్టపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలని మీసాల రామకృష్ణ డిమాండ్ చేశారు.

ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం రెంటికోట గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతేరాజు నినాదానికి కట్టుబడి ఉందని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం రూ. 13 వేలు ఇస్తే, కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తోందన్నారు. ధాన్యం డబ్బులు నేరుగా రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి పిఎసిఎస్ చైర్మన్ వంకల కూర్మరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్. ఐ వెంకటేష్ ను కలిసిన మెట్టూరు టీడీపీ నాయుకులు

విశాలాంధ్ర-కొత్తూరు:నూతనంగా కొత్తూరు ఎస్ ఐ గా బాధ్యత లు చేపట్టిన కె. వెంకటేష్ ను టీడీపీ మెట్టూరు ప్రాంతం నాయుకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు ఎస్. ఐ వెంకటేష్ కు శాలువా కప్పి బొకే ఇచ్చి తమనితాము పరిచయం చేసుకున్నారు ఎస్. ఐ నీ కలిసిన వారి లొ టీడీపి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ. దసరాధ రావు ఆ పార్టీ జిల్లా నాయుకులు జి. కమలాకర్ స్థానిక టీడీపీ యువత అధ్యక్షులు వాలిపిల్లి వెంకటరమణ. తదితరులున్నారు.

నషాముక్త్ భారత్ అభియాన్

విశాలాంధ్ర-పలాస: మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించేందుకు ఏర్పాటయిన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో ప్రిన్సిపల్ కె.నరసింహమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల

మండల బిజెపి అధ్యక్షుడిగా జనపాలా సతీష్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: స్థానిక నాయకులు, మాజీ బీజేపీ మండల అధ్యక్షులు వేలుపుల గోవిందరావు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావటంతో సరుబుజ్జిలిలో నూతన మండల అధ్యక్షుల నియామకం జరిగింది. ఆర్. ఎస్. ఎస్. కార్యకర్త, యువకుడు, విద్యావంతుడు అయిన జనపాలా సతీష్ ను బీజేపీ మండల అధ్యక్షునిగా నియమించారు. గోవిందరావు సమక్షంలో పలువురు నూతన కార్యవర్గ సభ్యుల నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధి, విధానాలు, పారదర్శక పరిపాలన, నిబద్ధత ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకాన్ని బలపరిచిందని, భవిష్యత్ బీజేపీ దేశం కోసం మరిన్ని కొత్త కార్యక్రమాలు నిర్వహించనుందని తెలిపారు. బీజేపీ కార్యకర్తగా పనిచేయటం అంటే దేశం కోసం పనిచేయటమే అని, ఒక బీజేపీ కార్యకర్తగా గర్వపడుతున్నాని అన్నారు. జనపాలా సతీష్ మాట్లాడుతూ పార్టీ నాపైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, ఇది పదవిలా కాకుండా ఒక బాధ్యతగా గుర్తెరిగి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ కార్యకర్తలు మండల బీజేపీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఎదుట బందువులు నిరసన

విశాలాంధ్ర-మెళియాపుట్టి:మెళియాపుట్టిమండలంలో గల జలకలింగుపురం గ్రామానికి సమీపంలో గల శ్రీ అనిల్ క్రాంతి ప్రసాద్ పొద్దార్ గ్రానైట్ క్వారిలో సోమవారం సాయంత్రం రానా కర్రెన్న అనే కార్మికుడు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. గ్రానైట్ క్వారీలో పనిచేస్తు అపస్మారక స్థితికి గురైన నేపథ్యంలో మెరుగైన వైద్యం అందించేందుకు టెక్కలి తరలిస్తున్న క్రమంలో కార్మికుడు రానా కర్రెన్న మృతి చెంది, భార్య పిల్లలు రోడ్డు మీద పడడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సంబంధిత గ్రానైట్ క్వారీ యాజమాన్యంతో గ్రామస్తులు, కుటుంబీకులు, పెద్దలు మాట్లాడుతున్నప్పటికీ మంగళవారం రాత్రి వరకు పరిహారం అందించడంలో ఎటువంటి పరిష్కారం లేక జాప్యం చేస్తుండడంతో గ్రామస్తులు, మండల ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రహదారి మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం కంబేపుట్టుగ గ్రామం రోడ్డు ఇటీవల మొంథా తుఫానుకు కురిసిన వర్షాలతో పూర్తిగా గుంతలు ఏర్పడి నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామానికి చెందిన కూటమి నాయకులు మంగళవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కు వినతి పత్రం అందజేశారు. తక్షణమే మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ మరామత్తులు చేయాలని కోరారు.రోడ్డును పరిశీలించి అంచనాలు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదు

- ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలం పరిధిలోని లంకాం గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు, అధికారులు చూసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం ఇవ్వండి: ఎంపీడీఓ ఈశ్వరమ్మ

విశాలాంధ్ర-సోంపేట: మండలంలోని ప్రతి గ్రామంలోను క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీఓ సి.హెచ్.ఈశ్వరమ్మ కోరారు. డిప్యూటీ ఎంపీడీఓలు ఎ.వెంకటరావు, ఎం.శాంతకుమారిలతో కలిసి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ అభివృద్ధి అధికారులతో థీమ్-5 కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉద్దేశాలకు అనుగుణంగా గ్రామాల్లో పచ్చదనం వికసించాలని, పరిశుభ్రతను పెంపొందించాలని కోరారు. దీని వలన గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన జీవితాలకు గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు.

పదిలో ఫలితాల మెరుగుకు కృషి చేయండి

- అసిస్టెంట్ కమిషన్ ఎగ్జామినర్ చంద్రభూషణ్

విశాలాంధ్ర-మెలియపుట్టి: పదవ తరగతి పరీక్షలలో ఎక్కువ ఫలితాలు వచ్చేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఫోకస్ చేయాలని అసిస్టెంట్ కమిషన్ ఎగ్జామినర్ చంద్రభూషణ్ అన్నారు. మండలంలో గల చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల పరీక్షల నిర్వహణ, బుక్ లెట్స్, ప్రగతి కార్డ్స్ లో నమోదు అయిన మార్కులు, వారి గ్రేడింగ్, తరగతి గదిలో విద్యార్థుల ప్రగతి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాల మరియు తగతిగదుల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 2026 సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులకు మంచి భోదన చేసి, వంద రోజుల ప్రణాళిక వేసుకొని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించే దశగా ప్రతి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భనలో ఆయన తోపాటు డీఈవో ఆఫీస్ నుండి శ్రీను, సంతోష్, మండల విద్యాశాఖధికారులు దేవేందరరావు, పద్మనాభం, చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సలాన వ్యాసగీత, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులున్నారు.

ఆధ్యాత్మికతతో సంతోషకరమైన జీవనం

సుడా చైర్మన్ కొరికాన రవికుమార్
జనసేన నాయకులు కొరికాన భవాని

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : ఆధ్యాత్మిక భావాలతో సంతోషకరమైన జీవనం సాగించడానికి దోహద పడుతుందని సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ జనసేన నాయకులు కొరికాన భవాని అన్నారు.సోమవారం హిరమండలంలోని న్యూగొట్టాబ్యారేజ్ జంక్షన్ వద్ద అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించారు.సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ జనసేన నాయకులు కొరికాన భవాని దంపతులు సహకారంతో కేరళ అయ్యప్ప స్వామి గుడి అర్చకులు,గురుస్వామి ఎమ్.ఎన్ రేజికుమార్,నంబూద్రి అధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల పడిపూజ అయ్యప్ప భక్తుల ప్రత్యేక ఆధ్యాత్మిక పూజ. 18 మెట్లు పూజ ,18 రకాల చెడు గుణాల తొలగింపు కు సూచిస్తుందని తెలిపారు.పూజలో 18 మెట్లు ఒక అల్లెవంటి వివరాలతో నైవేద్యాలు, అభిషేకాలు, ముద్రలు, పాటలు జరుగుతాయి. పడిపూజ విధానం సాధారణంగా కేరళ సాంప్రదాయ, వైదిక, లౌకికంగా మూడు రకాలుగా ఉంటుందని తెలిపారు, మొదటగా గణపతి పూజతో ప్రారంభించి, కలశపూజ, అభిషేకం, పుష్పార్చన, దీపారాధన చేస్తారు అన్నారు. ప్రతి మెట్టు ఒక అన్నారుదైవంగా పూజించబడుతుందాని, ఇది భక్తుల ఆత్మశుద్ధి, పాపలు తొలగింపు,మనశ్శాంతి కోసం జరుగుతుందాని తెలిపారు. పూజ గురు స్వామి లేదా అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందాని అన్నారు. పూజ కోసం ఆయాసాగ్రహం (పండ్లు, పాలు, పూలు) సిద్ధం చేసి, కర్పూర దీపాలు వెలిగించి, అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్ఠించి అలంకరణలు, అభిషేకాలు చేసి నైవేద్యం సమర్పిస్తారూని వెల్లడించారు. పూజాక్రమంలో ఆరుగురి మంత్రాలను పఠించి, భోజనాలు, శరణ ఘోషాలు నిర్వహిస్తారు. ఈ పూజతో భక్తులకు శాంతి, ఆధ్యాత్మిక ప్రగతి, కోరికలు నెరవేరడం సాధ్యమవుతుందాని తెలిపారు. అయ్యప్ప పడి పూజ ప్రధానంగా మాల ధారణ చేసినా భక్తులు చేయడం గమనార్హం. ఇది శబరీ గిరీశుని పూజతో కూడి ఉంటుందాని, పూజ అనంతరం మంగళహారతి, హరిహరాత్మజః స్తోత్ర పఠనం, అగ్నిగుండ ప్రవేశం వంటి ఆచారాలు ఉంటాయిని అన్నారు.హిరమండలం,ఎల్ఎన్‌పేట మండలలాకు చెందిన అయ్యప్పస్వాములు అత్యధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈకార్యక్రమంలో జనసేన నాయుకులు, బిజేపి నాయులు అయ్యప్ప స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

సముద్రంలో తెప్ప బోల్తా మత్స్యకారుడు రాజయ్య మృతి

విశాలాంధ్ర-పోలాకి: సముద్రంలో తెప్ప బోల్తా పడటంతో మంగళవారం ఉదయం గుప్పెడుపేటకు చెందిన మత్స్యకారుడు మృతి చెందాడు. మండలంలో గుప్పెడుపేట గ్రామానికి చెందిన ముగ్గురు మత్స్యకారులు సముద్రములో వేటకు బయలుదేరి ఉండగా ఈ సంఘటన చోటుచేసుకుంది అందులో చెక్క రాజయ్య (45) సముద్ర లోకి వెళుండగా తెప్ప బోల్తా పడి మునిగిపోవడంతో ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కొందరు సహాయంతో మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొచ్చారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పిఎసిఎస్ సంఘాలను ప్రోత్సహించాలి

- పిఎసిఎస్ చైర్మన్ చౌదరి అవినాష్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: పిఎసిఎస్ సంఘాలను ప్రోత్సహించాలని పిఎసిఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ తెలిపారు. డి.సి.యమ్.యస్. శ్రీకాకుళంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు సందర్భంగా ఆయన అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సోసైటీ కార్యాలయ ఆవరణలో సహకార జండాను ఆవిష్కరించి, సహకార శాఖ అధికారులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మరియు సంఘ సిబ్బందితో కలసి చైర్మన్ చౌదరి అవినాష్, జిల్లా సహకార అధికారి బి. మురళి కృష్ణ సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ సహకార సంఘాలు వెనుకబడుతున్నాయని, వాటిని ప్రోత్సహించే దిశగా ప్రతి సంవత్సరం సహకార వారోత్సవాలను జరుపుకుంటున్నట్లు చెప్పారు. సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు కేంద్ర స్థాయిలో అమిత్ షా, రాష్ట్ర స్థాయిలో కింజరాపు అచ్చెన్నాయుడు ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. డి.సి.ఎమ్.ఎస్ సంస్థలో ఉన్న ఖాళీ స్థలాలను, గోదాంలను వ్యాపార అభివృద్ధికి ఉపయోగించుటలో భాగంగా అరసవిల్లిలో ఫంక్షన్ హాల్, మినీ క్రికెట్ స్టేడియంను నిర్మించుట ద్వారా సంస్థకు ఒక స్థిరమైన ఆదాయం సమకూరుతోంది పేర్కొన్నారు, పి.ఎమ్. బి.జె.కె మెడికల్ షాపు ద్వారా ప్రజలకు బ్రాండెడ్ మెడిషిన్ అతి తక్కువ రేట్లకు అందుతున్నదని, అదే విధంగా ఒక ప్రావిజన్స్ డిపార్టెమెంట్ స్టోర్ ను ఏర్పాటు చేసి, ప్రజలకు నిత్యావసర సరుకులు మార్కెట్ రేట్ల కన్న తక్కువ రేట్లకు అమ్మకం చేస్తామని తెలియజేశారు. వ్యాపార అవకాశాల కొరకు ఎదురుచూడకుండా సంస్థకున్న వనరులను ఉపయోగించుకొని, సంస్థ అభివృద్ధికి సిబ్బంది అందరూ పని చేయాలన్నారు. డి.సి.ఎమ్.ఎస్. ను ఒక అత్యున్నత సంస్థగా అభివృద్ధి చేయుటకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోపరేటివ్ అధికారి బి. మురళికృష్ణ, జిల్లా కోపరేటివ్ అడిట్ అధికారి చంటిబాబు, టెక్కలి డివిజనల్ సహకార అధికారి కె.మురళి కృష్ణ, పోలాకి పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బి.భాస్కరరావు, జిల్లా సహకార అఫీసు సూపరెండెంటెంట్ కె.దామోదరరావు, డి.పి.ఎమ్.ఎస్. బిజినెస్ మేనేజర్ మార్పు జగ్గు నాయుడు, జిల్లా సహకార కార్యాలయ సిబ్బంది, డి.సి.ఎమ్.ఎస్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్టవ్ పేలి మత్స్యకారుడికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన వంక చంద్రరావు అనే మత్స్యకారుడు గత కొద్ది రోజుల క్రితం పొట్టకూటి కోసం గుజరాత్ రాష్ట్రం హీరావలి కి వలస వెళ్లాడు. అక్కడ కొంతమంది మత్స్యకారులతో కలసి బోటులో వెటకు వెళ్లి బోటులోని తోటి మత్స్యకారుల భోజనం కోసం వంట చేస్తుండగా గ్యాస్టవ్ పేలిపోవడంతో శరీరం అంతా కాలిపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. తోటి మత్స్యకారులు వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో బాధితునికి సర్జరీ చేయాలని అందుకు రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద మత్స్యకారుడు కావడంతో దాతల సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

అసిరిపోలమ్మ అమృత కలశం పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక గ్రామానికి చెందిన నిరుపేద ప్రసాద్ రొళ్లో కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన ఉద్దానం యూతక్లబ్ సభ్యులు కార్యదర్శి సాలిన వెంకటేష్ ఆర్థిక సహాయంతో అసిరి పోలమ్మ అమృత కలశం పేరిట రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా క్లబ్బు అధ్యక్షులు దీనబంధు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తేవడమే ఉద్దాన యూత్ క్లబ్ యొక్క లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీటీసీ దుద్ది సతీష్ కుమార్, గౌరవ సభ్యులు ఎం.కేశవరావు, పూర్ణచంద్ర, సభ్యులు తిరుపతి, నారాయణ, కాళిదాస్, ధర్మా రావు, డొంబురు, రాజు, కాళీ తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి: హిరమండలం గ్రామానికి చెందిన గొంతు కేన్సర్ రోగి కళింగపట్నం గురునాథ్‌కు ఏపీజే అబ్దుల్ కలాం సేవ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు గురునాథ్ స్వగృహానికి చేరుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం అందించి తన ఉదారతను చాటుకున్నారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ జిల్లాలో ఎక్కడైనా సరే సేవా కార్యక్రమాలు చేయడాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు శరత్ చంద్ర పాఢీ, బగాతి బాలామణి పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి ఆటోడ్రైవర్ హల్‌చల్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం కుశాలపురం పరిధిలోని యాతపేట వద్ద సెల్ టవర్ ఎక్కి ఓ ఆటోడ్రైవర్ మంగళవారం హల్ చల్ చేశాడు. ఇదే మండలం బొంతలకోడూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దాసరి కళ్యాణ్కుమార్ అనే డ్రైవర్ తనకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఆటో

డ్రైవర్ల సేవలో పథకం కింద రూ.15 వేలు జమకాలేదంటూ సెల్ టవర్ ఎక్కాడు. ఆటో డ్రైవర్లకు ఇచ్చే సాయం తనకు మంజూరుచేసే వరక దిగేది లేదంటూ భీష్మించుకుని కూర్చొన్నాడు. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎస్ఐ -2 వి.అప్పారావు. పోలీసు అక్కడికి చేరుకుని నచ్చజెప్పడంతో కళ్యాణ్కుమార్ టవర్ దిగాడు. ఆటో డ్రైవర్ల సేవలో డబ్బులు జమ అయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడతామని పోలీసులు నచ్చజెప్పి ఆయనను శాంతింపజేశారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో టవర్ ఎక్కిన ఆయన సుమారు గంట సేపు హల్చల్ చేశాడు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి

- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎ న్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలం చిలక పాలెంలోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేసు న్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ప్రజలకు అద్భుతమైన పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమ 0లో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, పార్టీ నేతలు లంక శ్యామ్, వావిలపల్లి రామకృష్ణ, కుమరాపు రవిక సమార్, పైడి ముఖలింగం, పంచిరెడ్డి కృష్ణారావు, మెండ రాజారావు, గట్టెం శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డి ఫార్మసీలో మిగులు సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం కుశాలపురం పరిధిలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం)లో 2025-26 విద్యా సంవత్సరంలో డి.ఫార్మసీలో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 19న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి.విక్టార్ పాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ బైపీసీ లేదా ఎంపీసీ గ్రూపుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఒరిజనల్ ధృవపత్రాలు, మూడు సెట్ల జిరాక్సులతో 19న ఉదయం 9 గంటలకు కళాశాలకు హాజర కావాలన్నారు. సీటు పొందిన విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఓసీ, బీసీ విద్యార్థినులు రూ.6,300, ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు రూ.5.700లు అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు.

గ్రంథాలయాల ద్వారా ఉన్నత విజ్ఞానం

విశాలాంధ్ర-సోంపేట: గ్రంథాలయాల ద్వారా యువత ఉన్నతమైన విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలని కొర్లాం గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొర్లాం గ్రామంలోబాపూజీ గ్రంథాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు యువతకు మార్గదర్శనం చేశారు. ప్రతి రోజు గ్రంథాలయాన్ని సందర్శించి విలువైన పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పెంపొందించుకుని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు రాంబుడ్డి గణపతి, పెద్దింటి చందు, రాంబుడ్డి గంగారావు, పెద్దింటి రాజేష్, రాంబుడ్డి ఉమామహేశ్వరరావు, శివంగి రాము, సంతోష్, నీలకంఠం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నషాముక్త భారత్‌పై ర్యాలీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆముదాలవలస ప్రాంగ ణంలో నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ బి.శ్యామసుందర్ విద్యార్థిని విద్యార్థులచే నషాముక్తభారత్ ప్రతిజ్ఞ చేయించారు. కె.రాజారావు మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసు కోవడమే

కాకుండా, సమాజానికి, తల్లిదండ్రులకు తీరని లోటు చేస్తున్నారని అందుచే మనమందరం నడుం బిగించి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగా హన కల్పించాలని, డ్రగ్స్ రహిత భారత దేశంగా రూపొందించాలని సూచించారు. జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు విద్యార్థినీ విద్యార్థులతో పలు నినాదాలు చేశారు. మత్తు పదా ర్థాలకు బానిసలు కాకండి అంటూ భారీ ర్యాలీ నిర్వ హించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యా ర్థిని విద్యార్థులు, మరియు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కోళ్ల పెంపకంలో ఆధునిక పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-కవిటి: బ్రోయిలర్స్, లేయర్స్ పెంపకంలో ఆధునిక పద్దతులను పాటించాలని ఇచ్చాపురం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడవ సంవత్సరం చదువుతున్న బిఎస్సీ బోటని విద్యార్థులను క్షేత్ర పర్యటనకు రాజపురం పరిసర ప్రాంతంకు తీసుకువచ్చారు. అక్కడ కోళ్ల ఫాంను పరిశీలించారు. ఈ సందర్భంగా కోళ్ల పెంపకం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

వారికి ఆధునిక పద్ధతులను వివరించారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బోధించే పద్ధతులను గమనించారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలతో పాటు ప్రత్యక్ష అనుభవం కలిగించే వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోటనీ, జూవాలజీ అధ్యాపకులు టి. బృందావనం, శాంతా మేడం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎయూలో నాషా ముక్తా భారత్ అభియాన్ ర్యాలీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారిత మంత్రిత్వ శాఖ సూచనల మేరకు నాషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మాదక ద్రవ్య ద సర్వినియోగాన్ని సమిష్టిగా ఎదుర్కోవాలనే నినాదంతో సంకల్ప అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్

బి.అడ్డయ్య, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు బి.శైలజ, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు, వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

ఆర్జీయూకేటీ క్యాంపస్ -

ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్లో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ, ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్రం హిరమండలంన్యూ బ్యారేజి సెంటర్ లో మంగళవారం సాయంత్రం సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, జనసేన సీనియర్ నాయకురాలు కొరికాన భవాని దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్రం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు యం యన్ రేజికుమార్ సంబ్రూది హాజరై మేళతాళాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలతో మహా పడి పూజా మహోత్సవాన్ని ప్రారంభించారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి దీక్ష చేస్తున్న భక్తులు, భవాని భక్తులు, స్థానిక ప్రజలు ఈ పూజలో పాల్గొన్నారు. విద్యుత్ అలంకరణ నడుమ భజన పాటలు, శరణుగోషాలతో అత్యంత వైభవంగా పడి పూజా మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరికాన రవికుమార్, భవాని మాట్లాడుతూ అయ్యప్ప స్వామిపై అంకితభావంతో ఈ మహా పడిపూజను నిర్వహించామని, ఈ నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యాలు లు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితం సాగించాలని స్వామి వారిని ప్రార్థించామని వారు తెలియజేశారు. కొరికాన రవికుమార్, భవాని దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని స్థానికులు అన్నారు. ఈ మహాపడి పూజా మహోత్సవానికి స్థానిక ప్రజలు కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 4
శ్రీకాకుళం
బుధవారం 19, నవంబర్ 2025

ఉద్దానంలో భారీగా
పోలీసుల మోహరింపు

పోలీస్ వలయంలో పలాస – కాశీబుగ్గ జంటపట్టణాలు
కార్గో ఎయిర్ పోర్టు ప్రభావిత గ్రామాల్లో పోలీస్ ఆంక్షలు
పలాస ఆర్డీఓ కార్యాలయం వద్దకు ప్రజలు రాకుండా ముందస్తు చర్యలు
పోలీసుల అదుపులో వామపక్ష పార్టీల నేతలు

విశాలాంధ్ర – పలాస/మందస: పచ్చని ఉద్దానంలో విధ్వంసం సృష్టించే కార్గో ఎయిర్ పోర్ట్ వద్దని, తాతల తండ్రుల నుండి ఈ భూములను నమ్ముకొని జీవిస్తున్న తమను ఈ నేల నుండి వేరు చేయొద్దని, ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు కార్గో నిర్వాసిత గ్రామ ప్రజలు పలాస ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి తమ గోడు చెబుదామంటే.. పోలీసుల నిర్బంధాలతో, ముందస్తు అరెస్టులతో అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ దారుణంగా వ్యవహరిస్తుందా...కూటమి ప్రభుత్వం.. అంటూ ఉద్దానం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్దానం ప్రాంతంలో భాగమైన మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో సుమారు 16 రెవిన్యూ గ్రామాలలో 14 వందల ఎకరాల్లో నిర్మాణం చేపట్టే కార్గో ఎయిర్ పోర్ట్ ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని కోరుతూ ఈనెల 18న మంగళవారం పలాస ఆర్డిఓ కార్యాలయం వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు, కార్యదర్శి జోగి అప్పారావులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడానికి గాని, అక్కడికి వెళ్లడానికి గాని పోలీసుల అనుమతులు లేవంటూ ఎయిర్ పోర్ట్ నిర్వాసిత గ్రామాల్లో పోలీస్ ఆంక్షలు విధించారు. గ్రామాల నుంచి ప్రజలు బయటకు వెళ్లకుండా అడ్డుకునేందుకు సోమవారం రాత్రి పోలీసులు మూడు బృందాలుగా గ్రామాలకు చేరుకున్నారు. మంగళవారం వేకువ జామున నుండి ఆయా గ్రామ రహదారులన్నీ పోలీసుల నిర్బంధంలోకి వెళ్లిపోయాయి. ఎందుకు ఇంతటి నిర్భంధమో అక్కడ ప్రజలకు అర్థం కానీ పరిస్థితి నెలకొంది. కుటుంబ అవసరాల కోసం బయటికి వెళ్దామన్నా వెళ్లినీయకుండా ఆటోలు, ద్విచక్ర వాహనాలను పోలీసులు అడ్డుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్దానం లోని గ్రామాలన్నీ మంగళవారం రాత్రి వరకు పోలీసుల వలయంలోనే ఉండిపోయాయి.

వారికో న్యాయం... మాకో న్యాయమా..?

కార్గో ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించాలని ఎయిర్ పోర్ట్ నిర్వాసిత గ్రామాలకు సంబంధం లేని వ్యక్తులు సోమవారం పలాస ఆర్డిఓ కార్యాలయం వద్దకు చేరుకొని ఆర్డిఓ జి వెంకటేష్ కు వినతి పత్రం ఇచ్చేందుకు అనుమతించిన పోలీసులు, తమకు ఎందుకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని వంకులూరు, రాంపురం, బిడిమి గ్రామానికి చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేము కూడా మా ఆవేదన చెప్పుకునే అవకాశం ఇవ్వరా అని.. వేడుకుంటున్నారు. శాంతియుతంగా ధర్నా చేసి ఆర్డీఓ కు వినతి పత్రం అందజేసి మా వేదన చెప్పుకుంటామంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వామపక్ష నేతల అరెస్టులు... అడగడుగునా ఆంక్షలు

మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరాలను కాశీబుగ్గ ఎస్ఐ నరసింహ మూర్తి మంగళవారం ఉదయం మాకన్నపల్లి గ్రామం వద్ద అదుపులోకి తీసుకోని సోంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇతర వామపక్ష పార్టీలైన సీపీఐ, సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు రాకుండా అడ్డుకున్నారు. దీంతో పాటు పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీకి వచ్చే అన్ని రహదారుల జంక్షన్ లలో పోలీసులు బార్కెడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి, వ్యక్తులు వివరాలు తెలుసుకున్న తర్వాతే లోపలికి అనుమతించారు. అటు తాళబద్ర, కోసంగి పురం జంక్షన్, పాత జాతీయ రహదారి మూడు రోడ్లు కూడలి, పలాస జూనియర్ కళాశాల జంక్షన్లలో పోలీసుల బలగాలు ఉండడంతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేసారు. ఆర్డీఓ కార్యాలయం రహదారిలోను, కార్యాలయం వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల స్వేచ్ఛని అడ్డుకోవడం, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకపోవడం అప్రజాస్వామికమని ప్రజా సంఘాల నాయకులు అంటుంటే, ఉద్దానం గ్రామాల ప్రజలు ధర్నా చేస్తామంటే ప్రభుత్వము పోలీసులు ఎందుకు ఇంత భయపడిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు.

కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం తక్షణమే రద్దు చెయ్యాలి

ఉద్దానం రైతులు డిమాండ్..

కాశీబుగ్గ టీ.కె.ఆర్.కళ్యాణ మండపంలో గత నెల 30న ఉద్దానం ప్రాంతంలోని కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు సమావేశమై తీసుకున్న నిర్ణయం మేరకు కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు నేతృత్వంలో 18న పలాస ఆర్.డి.ఓ కార్యాలయం వద్ద మహాధర్న చెయ్యాలని నిర్ణయం తీసుకొని పోలీసుల అనుమతి కోసం ఈ నెల 11న కాశీబుగ్గ పోలీసులు దగ్గరకు వెళ్తే అనుమతి ఇస్తామని కాలయాపన చేస్తూ సోమవారం సాయంత్రం కమిటీ అధ్యక్షుడు కొమర వాసు ,ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు, దున్న హరికృష్ణ, గుంటు రామస్వామి తదితరులను పోలీసు స్టేషన్ కు రప్పించుకొని ధర్నా కు అనుమతి ఇవ్వడం లేదని పోలీసులు తేల్చి చెప్పారని రైతులు తెలుపుతున్నారు. ఈ తరుణంలో కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత 18 గ్రామాల్లోని ప్రజలను సుమారు 300 మంది పోలీసులతో ఉద్ధానం మొత్తం చుట్టిముట్టేసి ఎక్కకక్కడ నిర్బంధం విధించారు. అయిన సరే కమిటీ నిర్ణయం మేరకు బిడిమి గ్రామంలోని జగన్నాయికులు కమిటీ భవనంలో అవకాశం మేరకు అందుబాటులో ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని వ్యతిరేకించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ తమ భూములకు సంబంధం లేని కొందరు వ్యక్తులు ఈ నెల 17 న పలాస ఆర్.డి.ఓ జి. వెంకటేష్ ను కలిసి వినతిపత్రం అందజేస్తూ కార్గో ఎయిర్ పోర్ట్ బాధితులను అవహేళన చెయ్యడం, ఇక్కడ 70 శాతం ప్రజలు అనుకూలంగా ఉన్నారని తెలుపుతూ అధికారులకు తప్పుద్రోవ పట్టిచాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రైతులు హెచ్చరించారు. మహిళలు మాట్లాడుతూ మా స్థిరాస్తి భూములు ఒక్క సెంట్ కూడ ఇచ్చే పరిస్థితి లేదని అవసరం అనుకుంటే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసి తమ భూ హక్కులు కాపాడుకుంటామని అన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ సభ్యులు మాట్లాడుతూ పలాస ఆర్.డి.ఓ తమ ఉద్యమాన్ని నిష్పక్షపాతంగా గమనించి స్థానిక ఎమ్మెల్యే శిరీష ,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసికొని వెళ్లాలని వెంటనే పచ్చని ఉద్ధానంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని రైతులకు మద్దతుగా ఉండాలని కోరారు. ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే వారికి విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, సర్పంచ్ పొట్టి ధర్మారావు,డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్, రాంపురం మాజీ సర్పంచ్ బడి సాంబమూర్తి,జుత్తు భూపతి, దున్న హరికృష్ణ,చిత్త గున్నయ్య, తెప్పల గున్నయ్య, రత్నాల భీమరావు,పోతనపల్లి అరుణ, పోతనపల్లి కుసుమ, బత్తిని నాగవేని,మామిడి తులసయ్య,గుంటు రామస్వామి,తిమ్మల హరిక్రిష్ణ,చిత్త హేమరాజు,దున్న రామారావు,జుత్తు గున్నయ్య,చొక్కరి ధర్మారావు, తెప్పల దానమ్మ, జుత్తు జానికమ్మ, దున్న రాములమ్మ, సండుపల్లి తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం దారుణం
సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ

కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పలాస ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తున్న రైతులను వామపక్ష పార్టీల నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమని తక్షణమే వారిని విడిచి పెట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకట్రావు డిమాండ్ చేశారు.

అరెస్టయిన ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయండి
సిపిఐ యంయల్ లిబరేషన్ డిమాండ్

మందస,వజ్రపుకొత్తూరు మండలాల్లో గల పచ్చని ఉద్దాన ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ మా కొద్దు,మా భూములే మాకు ముద్దని గత సంవత్సర కాలంగా రకరకాల పద్ధతిలో ఉద్యమాలు ,ప్రజాస్వామ్య బద్ధంగా చేస్తుంటే పోలీసుల నిర్బంధం చేపట్టడం దారుణం అన్నారు. పది రోజుల క్రితం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజలు ,రైతులు వామ పక్ష నాయకులు ,ప్రజాసంఘాల అధ్వర్యంలో ఈ నెల 18న ధర్నా చేయుటకు నిర్ణయాలు చేసింది. విభజించు పాలించు పద్ధతిలో కూటమి ప్రభుత్వం సోమవారం ఆ భూములకు సంబందలేని తెలుగుదేశం కార్యకర్తలతో ఎయిర్ పోర్ట్ కావాలని ధర్నా చేయించారనీ ,ఇది సరియైన పద్ధతి కాదని సిపిఐ యం యల్ లిబరేషన్ సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరావు, డిమాండ్ చేసారు.మంగళవారం ప్రజాస్వామ్యబద్దంగా ఆర్డీవో కు వినతి పత్రం అందజేయాలని బాదిత రైతులు,పోరాట కమిటీ ప్రయత్నం చేస్తే ఈ నిరంకుశ ,నియుంత్రృత్వ ప్రభుత్వం ఉక్కు పాదంతో ఉద్యమాన్ని తొక్కేందుకు ప్రయత్నాలతో ,విపరీతమైన పోలీసు బలగాలను దింపి అక్రమ అరెస్టులను చేసి ,ప్రజలను భయబ్రాంతులు చేస్తున్న పరిస్తితిని సిపిఐ యంయల్ లిబరేషన్ జిల్లా కార్య ధర్శి కామ్రేడ్ తామాడ సన్యాసిరావు తీవ్రంగా ఖండించారు..సోంపేట పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ కాబడిన సిపియం జిల్లా కార్యధర్శి కామ్రేడ్ గోవింద్,న్యూడెమొక్రసీ జిల్లా కార్యధర్శి కామ్రేడ్ వంకల మాధవరావులను వెంటనే విడుదల చేయాలని ఏఐకేయం జిల్లా నాయకులు కామ్రేడ్ మద్దిల రామారావు డిమాండ్ చేసారు.ఈ కార్యక్లమంలో కె.దుష్యంత్, పి.అప్పారావు, కె.ఈశ్వరమ్మ, కె.లోకనాదం, పి.నాగేశ్వరరావు, కె.వల్లభరావు,యమ్,కైలాస్,జి.జగదీష్ పాల్గోన్నారు.